# శ్రీ మహమ్మద్ జాని

శ్రీ మహమ్మద్ జాని 2007 వ సంవత్సరం జూలై 24 వ తేదీన శాసన పరిషత్తు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

వీరు 1948 వ సంవత్సరం జనవరి 15 వ తేదీన శ్రీ మహమ్మద్ అక్బర్, శ్రీమతి మహమ్మద్ జైనబి దంపతులకు గుంటూరు జిల్లాలో జన్మించారు.

శ్రీ జాని బి.ఎ. పట్టభద్రులు

వీరు 1985 వ సంవత్సరం నుండి 1989 వ సంవత్సరం వరకు తిరిగి 1989 వ సంవత్సరం నుండి 1994 వ సంవత్సరం వరకు గుంటూరు - 1 నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికైనారు. 2007 వ సంవత్సరంలో శాసనసభ నియోజకవర్గం నుండి శాసన పరిషత్తుకు ఎన్నికైనారు.

1985-1989 సంవత్సరాల మధ్యకాలంలో కాంగ్రెస్ శాసనసభా పక్షం విప్‌గా, 1989-90 సంవత్సరాల మధ్యకాలంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మంత్రి వర్గంలో పట్టు పరిశ్రమ మరియు వాణిజ్య శాఖా మంత్రిగా, 1990-92 సంవత్సరాల మధ్యకాలంలో శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి మంత్రి వర్గంలో చెక్కెర శాఖా మంత్రిగా, 1992-94 సంవత్సరాల మధ్య కాలంలో శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి మంత్రివర్గంలో చెక్కెర శాఖ మరియు వాణిజ్య శాఖ మంత్రిగా పనిచేసారు.

వీరు ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా దేశాలలో పర్యటించారు.